


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 26 నవంబర్ 2025

పేజీలు 8


## రాయచోటిని అభివృద్ధివైపు నడిపించాలి

-పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా

-సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం

-మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం ఏర్పాటుచేసి అభివృద్ధి చెందిన పట్టణాలకు ధీటుగా రాయచోటిని అభివృద్ధివైపు నడిపించానని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపాలిటీలోని 1,2, 34 వార్డుల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయంగా మమేకమమై, పేరుపేరునా పలకరించారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ కుట్రలను బహిర్గతం చేద్దామన్నారు. పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మిగతా 2లో



## రూపానంద-నేత్రానంద

-150 మందికి కంటి చికిత్సలు పూర్తి

-సురక్షితంగా సొంత గ్రామాలకు చేర్చిన ముక్కా ఫౌండేషన్

-కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజలు

-దగ్గరుండి స్వగ్రామాలకు చేర్చిన ముక్కారూపానంద రెడ్డి,ముక్కా వరలక్ష్మి



**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్:** ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో ఇటీవల రైల్వేకోడూరులో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ అవసరమైన వారికి అరవిందా హాస్పిటల్స్ వారి నేతృత్వంలో విజయవంతంగా 150 మంది కంటి శాస్త్ర చికిత్స ను ముక్కా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. ఇప్పటికే ఐదు పర్యాయాలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మిగతా 2లో




సూర్య
www.suryaa.com



# లింగ సమానత్వంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- హాజరైన డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** లింగ వివక్షపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి బాలికలపై సదాభిప్రాయాన్ని పెంపొందించడం లో మహిళా సమాఖ్యా గ్రూప్ సభ్యులు ప్రత్యేక దృష్టిపెట్టాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.మంగళవారం స్థానిక మదనపల్లి మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో లింగ వివక్ష నిర్మూలన దినోత్సవంపై సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మదనపల్లి మండల ఏపీఎం కిజర్ ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాష,డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు,డిపిఎం ధర్మరాజు,సిడిపిఓ నాగవేణి,సూపర్వైజర్లు శ్వేత,,కళావతి, రామసముద్రం ఏపిఎం శివ,నిమ్మనపల్లి ఏపీఎం మురళి,వివో లీడర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ మహిళా సమాఖ్యా గ్రూప్ సభ్యులు రుణాలు తీసుకోవడంతో పాటు,బాధ్యతగా తిరిగి చెల్లించాలని స్పష్టం చేశారు.ఏదైనా అవసరాల కోసం బ్యాంకుల్లో రుణము తీసుకోవాలంటే అనేక షరతులకు లోబడి రుణం పొందాల్సి ఉంటుందని అయితే మహిళలకు ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రుణాలు అందిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకుని సకాలంలో తిరిగి చెల్లించి మహిళా సంఘాలు బలోపేతమయ్యే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు.స్థలాలు,ఇండ్లు లేని వారు దరఖాస్తు పెట్టుకుంటే అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని మహిళా సమాఖ్య గ్రూపు లీడర్లు,సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.తద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపు బాధలకు ఉండవనన్నారు.అనంతరం పీడీ నాగేశ్వరరావు మాట్లాడుతూ మదనపల్లెలో లింగ వివక్ష దినోత్సవంపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి,అన్ని ప్రభుత్వ శాఖలతో కలిసి ప్రజల్లో అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఇప్పటికీ సమాజంలో లింగ వివక్షత జరుగుతోందని తద్వారా మహిళలు బాలికలు వివక్షకు గురవుతున్న సందర్భాలు నిత్యం జరుగుతున్నాయని చెప్పారు.వీటిని దూరం చేసే సదుద్దేశంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందన్నారు.ముఖ్యంగా స్త్రీ,పురుషుల మధ్య బాలికల బాల్య వివాహాలు,పిల్లలు చదువుల విషయంలో మార్పు తీసుకు రావడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో జాఫరున్నీ షా,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# రూపానంద -నేత్రానంద



(మొదటి పేజీ తరువాయి)ఆరవసారి కూడా వేల మందికి కంటి పరీక్షలు చేయించి దాదాపు 150 మందికి ఆపరేషన్ చేయించి చాలామంది వృద్ధులకు ముక్కారూపానంద రెడ్డి నేత్రానందాన్ని కలిగించారు. 150 మంది కు కొత్త చూపు అందించి ఆసుపత్రి నుంచి కోడూరుకు సురక్షితంగా తీసుకొచ్చి స్వయంగా ముక్కా రూపానంద రెడ్డి గారు,ముక్కా వరలక్ష్మి లు వారి సొంత ప్రాంతానికి జాగ్రత్తగా చేర్చారు. శస్త్రచికిత్సల తర్వాత 150 మందికి బస్సులతో రోగులను జాగ్రత్త లు సూచించారు.రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా కంటి వెలుగు అందిస్తున్న కార్యక్రమాలపై ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆపరేషన్ చేసుకున్న వారిని సురక్షితంగా తీసుకువచ్చి భోజన వసతులు కల్పించారు. తన స్వంత ట్రాన్స్పోర్ట్తో స్వస్థలాలకు పంపించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేసుకున్న వృద్ధులు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సొంత కుటుంబ సభ్యులే పట్టించుకోని ప్రస్తుత పరిస్థితుల్లో తమకు దగ్గరుండి వైద్య పరీక్షలతో పాటు ఆపరేషన్లు చేయించి, అన్నం పెట్టి మరి తమ స్వస్థలాలకు పంపించడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా ఉంటున్న ముక్కారూపానంద రెడ్డి, వారి కుటుంబం ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

### భవిష్యత్తులో అందరికీ వైద్యం అందుబాటులో

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించి, ఎక్కువ మంది ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలన్నదే మా ఫౌండేషన్ లక్ష్యం అని, ప్రతి ఒక్కరిని ఎంతో జాగ్రత్తగా పరీక్షించి,శస్త్రచికిత్సలు శ్రద్ధగా, అత్యంత నైపుణ్యంతో నిర్వహించిన అరవింద్ ఐ హాస్పిటల్ తిరుపతి వైద్య బృందానికి మరియు ఆఫీస్ స్టాఫ్ కు ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము." అని అన్నారు. ప్రతి పేదవానికి మెరుగైన వైద్యం అందేలా భవిష్యత్తులో మరింత మెరుగ్గా సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

# రాయచోటిని అభివృద్ధివైపు నడిపించాలి

(మొదటి పేజీ తరువాయి)భరోసా నిచ్చారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని ఆయన కోరారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్టీ కమిటీలన్నింటినీ పూర్తి చేసుకోవాలన్నారు.

### అన్నమయ్య జిల్లా భవిష్యత్తు ప్రశ్నార్థకం కాకూడదు

రాయచోటి జిల్లాగా మారుతుందనే మాట ఒకప్పుడు ప్రజల కలలలో మాత్రమే ఉండేదని, ఇది వందేళ్ళు గడిచినా సాధ్యం కాదేమో అనే అనుమానాలు ఉన్నా, ఆ కలను 2022 ఏప్రిల్ 4న ఆచరణలోకి తెచ్చి, రాయచోటి ప్రజల చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచే ఘట్టాన్ని సృష్టించిన నాయకుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి అని అన్నారు.జిల్లా సాధన సమితి, ప్రజా సంఘాలు, ప్రజల మద్దతుతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయగలిగామ న్నారు. ఇది కేవలం పరిపాలనా మార్పు కాదు, రాయచోటి రాజకీయ చరిత్రలో మలుపు, అభివృద్ధి దిశగా ఒక మైలురాయి అని ఆయన స్పష్టం చేశారు. గత పాలకులు రాయచోటిని కనీసం రెవెన్యూ డివిజన్గా చేయాలనే ఆలోచన కూడా చేయలేదని, ప్రజలు డీఎస్పీ కార్యాలయం కోసం పులివెందుల వెళ్ళి ఎన్నో కష్టాలు పడినా, ఆ అవసరాన్ని తీర్చే చర్యలు తీసుకోలేదన్నారు.ఆ కష్టాలను అధిగమించి ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాలతో పాటు కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలను కూడా రాయచోటికి తీసుకు వచ్చామని గుర్తు చేశారు. గతంలో నంద్యాల, తిరుపతి జిల్లాల సాధన కోసం ఆ ప్రాంత ప్రజలు ఏళ్ల తరబడి పోరాటాలు చేశారన్నారు. అవేమీ లేకుండా రాయచోటికి జిల్లా కేంద్రం తీసుకు వచ్చామంటే దాని వెనుక తమ కష్టం ఎంత ఉందో ప్రజలందరికీ తెలుసున న్నారు. అలాంటి కష్టార్జితంగా సాధించిన జిల్లాను ఇప్పుడు విభజించి మదనపల్లెను కొత్త జిల్లాగా చేస్తారన్న వార్తలు మనసును కలచి వేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా భౌగోళికంగా, పరిపాలనా పరంగా ఆదర్శంగా ఉందని, రాయచోటికి అన్యాయం జరగ కూడదన్నారు. అన్నమయ్య జిల్లాను యథాస్థితిలోనే కొనసా గించాలన్నారు.

### కార్యకర్తలు పార్టీ స్థంభాలు అన్యాయం జరిగితే సహించం

పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పూర్తిగా వారికి తోడుగా నిలుస్తామని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.

### రాయచోటి అభివృద్ధి కొత్త చరిత్ర రాసుకుంది

రాయచోటి ప్రాంతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలోనూ, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయంలోనూ శాశ్విత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వెలిగల్లు, శ్రీనివాస పురం,ఝరికోన ప్రాజెక్ట్ లు,రాయచోటికి రింగ్ రోడ్డు, పట్టణానికి శాశ్విత త్రాగునీటి పరిష్కారం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేసిన ఘనత అప్పటి సీఎం వైఎస్ జగన్ కు దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టరేట్, ఎస్పి కార్యాలయం సహా 95 శాఖల స్థాపన, పోలీసు పరేడ్ గ్రౌండ్ అభివృద్ధి. ఆర్టీసి బస్టాండ్ విస్తరణ, వంద పడకల ఆసుపత్రి , ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, టిటిడి కళ్యాణ మండపం, వైఎస్ఆర్ రైతు బజార్, రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనాలు, స్టేట్ గెస్ట్ హౌస్, డి.ఎస్పీ కార్యాలయం, మున్సిపల్ సభాభవనం, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు, పట్టణంలో రహదారుల విస్తరణ, డైట్ మున్సిపల్ పార్క్ నిర్మాణపు పనులు తదితర అభివృద్ధి పనులు, అదనపు త్రాగునీటి పథకాలు ఏర్పాటు, మున్సిపాలిటీని గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించడం , పట్టణంలోని ఠాణా నుంచి చెన్నముక్కపల్లె వరకు రహదారి విస్తరణ సుందరీ కరణ , ఎస్ ఎన్ కాలనీ నుంచి గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు వరకు రహదారి సుందరీకరణ పనులు,కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో రహదారుల నిర్మాణాలను చేపట్టామని ఆయన గుర్తు చేశారు.క్రికెట్ స్టేడియం, నగరవనం ల పనులు దాదాపు పూర్తి చేశామన్నారు. శిల్పారామం పనులను మంజూరు చేయించి, పనులను ప్రారంభింపచేశామ న్నారు.

### కూటమి పాలనలో నిరుద్యోగులు మోసపోయారు

ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు భృతి ఇస్తామన్న హామీ, ఇప్పటి వరకు ఒక్క రూపాయికీ రూపం ఇవ్వలేదన్నారు. చదువు పూర్తయిన యువత పెద్ద ఆశలతో ఓటు వేసారు కానీ కూటమి ప్రభుత్వం వారి భవిష్యత్తును , ఆశలను అడియాశలును చేస్తోందన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ1500 ఇస్తామన్నారు. మహిళల విశ్వాసాన్ని వంచించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే న్నారు.

### శ్రీకాంత్ రెడ్డి కృషితోనే మాసాపేట అభివృద్ధి

రాయచోటి పట్టణ పరిధిలో ఒకప్పుడు అభివృద్ధికి దూరంగా ఉన్న మాసాపేట, నేడు వేగంగా రూపు మారుస్తూ జిల్లా కేంద్రంగా వెలిగిపోతోందని స్థానిక ప్రజలు భావోద్వేగంతో పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాసాపేటకు విచ్చేసిన సందర్భంగా ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.మాండవ్య నది కారణంగా పట్టణానికి దూరంగా అనిపించిన మాసాపేట, శ్రీకాంత్ రెడ్డి కృషితో నిర్మితమైన హై లెవెల్ వంతెన ద్వారా ఇప్పుడు రాయచోటితో కలిసిపోయి అత్యంత కీలక ప్రాంతంగా మారిందని ప్రజలు గుర్తు చేశారు.జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా జిల్లా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం సహా ముప్పైకి పైగా ప్రభుత్వ కార్యాలయాలు మాసాపేటలో స్థాపించడమే ఈ ప్రాంత అభివృద్ధి దిశను పూర్తిగా మార్చేసిందని స్థానికులు ప్రశంసించారు. ఎప్పుడో రియల్ ఎస్టేట్ కూడా కనిపించని మాసాపేట, నేడు విలువలు విపరీతంగా పెరిగి పలు గ్రామాలకు ఖ్యాతి తీసుకువచ్చే కేంద్రంగా మారిందని వారు తెలిపారు. మాసాపేట, గొల్లపల్లి, మునెప్పగారిపల్లి, రెడ్డివారిపల్లి, వరిగ గ్రామాలతో పాటు రామాపురం మండలం లోని బండపల్లి, కుమ్మరపల్లి పంచాయతీలకు ఇంతటి గుర్తింపు రావడం వెనుక శ్రీకాంత్ రెడ్డి చూపిన ప్రత్యేక శ్రద్ధే ప్రధాన కారణమని ప్రజలు పేర్కొన్నారు.ఒకప్పుడు పట్టణ చివరగా కనిపించిన మాసాపేట, నేడు రాయచోటి హృదయ ప్రాంతంగా మెరవడం మీ కృషి ఫలితం. మాసాపేటకు ప్రత్యేక విలువ, గుర్తింపు తీసుకొచ్చిన మీ సేవలను మేమెప్పటికీ మరువమంటూ పలువురు స్థానికులు శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి పట్టణ అధ్యక్షుడు నవాజ్ ,కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,సుగవాసి శ్యామ్,జి ఎం డి ఇర్షాద్, జిఎండి ఇమ్రాన్,జులా,వైఎస్ఆర్ సిపి మండల ఉపాధ్యక్షుడు కేతినేని తిరుపాల్ నాయుడు, కావలి దత్త ప్రసాద్,మస్తాన్, అమీర్ ,మల్ రెడ్డి , టీచర్ కమాల్ సాబ్, కలందర్, షామీర్, ఆక్రం, పాలగిరి పీరయ్య, అమీర్,రామ్ ప్రసాద్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, రాజారెడ్డి, గోపి,సుధీర్,అజ్మతుల్లా,నరసింహులు ,సుదీర్,ఖాదర్ వలీ,హాబీబుల్లా, తిరుమలశెట్టి సుబ్రమణ్యం, మాదా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**-అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు హరినాథ్.**



**నందలూరు మేజర్ న్యూస్:** సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పై ఉప జిల్లా విద్యాశాఖ అధికారి నాగయ్య కు వినతి పత్రం అదివడం జరిగిందని మెసెంజర్ సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు హరి నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా తమ సమస్యలు పట్టించుకోలేదని అన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా కుటుంబం పోషించుకోవడం కష్టం అని అన్నారు. హెచ్ ఆర్ పాలసి అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ కో ఆర్డినేటర్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ లు, మెసెంజర్లు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఉన్న యువకునికి కౌన్సిలింగ్



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలో బంగ్లా సర్కిల్లో ఒక యువకుడు మద్యం మత్తులో ఆర్టీసీ బస్సును ఆపి వారిపై దౌర్జన్యం చేస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు, రాయచోటి పోలీసు వారు స్పందించి ఆ వ్యక్తిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి సరైన కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చలపతి పేర్కొన్నారు. సదరు వ్యక్తి పాతరాయచోటి కి చెందిన కళ్యాణ్ గా గుర్తించడం జరిగిందన్నారు. సదరు వ్యక్తి సంబేపల్లి మండలం నారాయణరెడ్డి గారి పల్లి వద్ద మద్యం మత్తులో రాయచోటి కి రావుటకు బస్సులను ఆపగా బస్సులు ఆపకపోవడం వలన అతను ఆటోలో రాయచోటికి చేరి మద్యం మత్తులో బంగ్లా వద్ద మందు తాగి అల్లరి చేయడం జరిగినదన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ బీవీ చలపతి తెలిపారు.

# ఏడు ఎర్రచందన దుంగలుతోపాటు ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్



**కెవి పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం మంగళవారం 7 ఎర్రచందన దుంగలు స్వాధీనం, వాటి విలువ 7,20,000 ఉంటుందని కేవీ పల్లి ఎస్ఐ చిన్న రెడ్డెప్ప తెలిపారు. స్మగ్లర్లు పిల్లెల సురేంద్ర, పత్తిపాటి త్యాగరాజ నాయుడు, అంకం రమణ, ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు.

# బీపీఎస్ స్కీం నియమ, నిబంధనలపై అవగాహన సదస్సు

**- హాజరైన మునిసిపల్ కమిషనర్ కే.ప్రమీల**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలో జీఓ నెంబర్ 225కు సంబంధించి మునిసిపల్ కమీషనర్ కే.ప్రమీల ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి లైసెన్సెడ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్టీపీలు),వార్డు ప్లానింగ్ సెక్రటరీలు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.ఇందులో భాగంగా బిల్డింగ్ పీనలైజేషన్ స్కీము (బీపీఎస్) రూల్స్ మరియు రెగ్యులరైజేషన్ గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా కౌన్సిల్ హాల్ నందు వార్డు శానిటేషన్ సెక్రటరీలు,వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు మరియు శానిటేషన్ మేస్త్రీలకు కెపాసిటీ బిల్డింగ్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంకు వార్డు శానిటేషన్ సెక్రటరీలు,వార్డు వెల్ఫేర్ సెక్రటరీలు మరియు శానిటేషన్ మేస్త్రీలకు శ్రీనివాస్ మరియు రమాదేవి (ట్రైనీ) వారిచే సీబీ అండ్ హెచ్.డి ట్రైనింగ్ క్లాసులు ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో గృహ నిర్మాణాలకు బిపిఎస్ స్కీమ్ ఎంతో ముఖ్యమైనదని,దీనిపై పట్టణ ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.




# పోర్డ్ సంస్థ ద్వారా 32 ఏళ్లుగా నిర్విరామ సేవా కార్యక్రమాలు

**- ఘనంగా సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ జన్మదిన వేడుకలు**

**- శుభాకాంక్షలు తెలిపిన సంస్థ సభ్యులు,ప్రముఖులు**





**మదనపల్లె,మేజర్ న్యూస్ :** 32 ఏళ్లుగా సమాజ సేవలో పోర్డ్ సంస్థ సేవలు అందిస్తూ తమదైన గుర్తింపును సొంతం చేసుకుంది. మంగళవారం సంస్థ కార్యాలయం నందు డైరెక్టర్ జిల్లా లలితమ్మ జన్మదిన వేడుకలు సంస్థ కుటుంబ సభ్యులతో కలిసి నిరాడంబరంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టగా సంస్థ సిబ్బంది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ మాట్లాడుతూ పోర్డ్ సంస్థ సిబ్బంది,దాతలు,అధికారులు సహాయ, సహకారాలతో లక్ష్యాలు చేరుకొని,పురోభివృద్ధి సాధిస్తున్నామన్నారు. గడచిన 32 సంవత్సరాల నుండి దళితులు ఆదివాసీల హక్కులు, అభివృద్ధి, మహిళల ఆర్థిక స్వావలంబన,మహిళల్లో చైతన్యం తీసుకురావటం,బాల కార్మికుల నిర్మూలన,బాల్య వివాహాల నిర్మూలన, నిర్బంధ విద్యాహక్కుచట్టం అమలుతో పాటు అనేక కార్యక్రమాలపై పోర్డ్ సంస్థ ముందుకు సాగుతోందని వివరించారు.ముఖ్యంగా దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండటంతో పాటు కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే అది పిల్లల విద్యాభ్యాసంతోనే సాధ్యమనే విషయాన్ని ప్రజల్లో గట్టిగా వినిపించి అవగాహన పెంపొందించడం ద్వారా సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.కాగా ఆధునిక పోకడలతో ఆహారపు అలవాట్లలో వస్తున్న మార్పులు,వ్యవసాయంలో పెరిగిపోతున్న క్రిమిసంహారక మందుల వినియోగం,ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయం,తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతాంగంలో చైతన్యాన్ని తీసుకువచ్చి అవగాహన పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.ఈ అంశాలపై పోర్డు సంస్థ మున్ముందు కూడా తమ ఆశయాల సాధన కోసం ముందుకు సాగుతుందన్నారు.అలాగే తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోర్డు సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నిర్మల,కో-ఆర్డినేటర్ సుభాషిణి,మండల కో-ఆర్డినేటర్లు ఎ.నరసింహు లు, ఎం.నరసింహులు,సంస్థ కోశాధికారి హేమంత్ కుమార్,సిబ్బంది అల్తాఫ్,జయలక్ష్మి,జలజాక్షి,స్వర్ణ,భువనేశ్వరి, అనిత, రెడ్డమ్మ, శైలజ, రమణ, శివన్నలు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీ విద్యార్థినికి అరుదైన గౌరవం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మీనాక్షి ఎలక్ట్రిక్ వాహనాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేసెడ్ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ప్రతిష్టాత్మకమైన ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజీన్ నందు ప్రచురించబడినట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం విభాగాధిపతి డాక్టర్ ఎ.వి పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో విభిన్న బ్యాటరీ సెల్స్తో కూడిన బ్యాటరీ ప్యాక్లను సమర్థవంతంగా నిర్వహించడం అత్యంత కీలకమని,వాడిన లేదా ఎక్కువ రోజులు అయిన తేడా గల సెల్స్ను ఒకే బ్యాటరీ ప్యాక్లో కలపడం వల్ల బ్యాటరీ పనితీరు తగ్గిపోవడం,విద్యుత్ వినియోగ సామర్థ్యం తగ్గడం,భద్రతా సమస్యలు ఉత్పత్తి కావడం వంటి ప్రమాదాలు ఉన్నాయని పరిశోధనలో పేర్కొన్నారు.ఇలాంటి మిశ్రమ సెల్స్ వోల్టేజ్ మరియు వేడి పంపిణీలో అసమతుల్యతను కలిగించడమే కాక,బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టమ్ (బీఎంఎస్)ను నియంత్రించడం క్లిష్టమవుతుందన్నారు.ఈ పరిశోధనలో బ్యాటరీ యొక్క స్టేట్ ఆఫ్ హెల్త్ ను అంచనా వేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మోడల్ను ప్రతిపాదించడం ద్వారా బ్యాటరీ వోల్టేజ్,కరెంట్,ఫాస్ట్ ఛార్జింగ్,బ్యాటరీ భద్రత,వారంటీ,వాడిన బ్యాటరీల రీయూజ్ వంటి అంశాలపై విలువైన సమాచారాన్ని అందించినట్లు తెలిపారు.ఈ పరిశోధన ఎలక్ట్రిక్ వాహనాల టెక్నాలజీ మరియు బ్యాటరీ మేనేజ్మెంట్ రంగాలలో కొత్త అధ్యయనానికి దారితీయగలదని పేర్కొన్నారు.అదనంగా ఈ మోడల్ను లిథియం ఐరన్ ఫాస్ఫేట్ మరియు నికెల్-మాంగనీస్-కోబాల్ట్ వంటి వివిధ రసాయన కణాల మీద అమలు చేయడం ద్వారా సంక్లిష్ట పరిశోధనా నమూనాలు మరియు వాస్తవ ఇంజనీరింగ్ పరిష్కారాల మధ్య దూరాన్ని తగ్గించి,ఎక్కువ కాలం నిలిచే ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలకు మార్గం సుగమం చేస్తుందని వివరించారు.ఈ పరిశోధనకు సహాయ,సహకారాలు అందించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు విద్యార్థిని మీనాక్షిను యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.



# కన్నులు పండుగలా శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయం జీర్ణోద్ధారణ

**- నేడు శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట**

**- భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్న పూజలు,వేడుకలు**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణం,నిమ్మనపల్లి రోడ్డు నందు నూతనంగా నిర్మించిన శ్రీపార్వతీ పరమేశ్వర ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణంలో జీర్ణోద్ధారణ వేడుకలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి.రామ్మూర్తి స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న పూజ కార్యక్రమాలకు ప్రధాన అర్చకులు సునీల్ శర్మ,ఆనంద శర్మ,కిరణ్ కుమార్ శర్మ,మోహన్ శర్మ, మధుసూదన్ శర్మ,శేఖర్ స్వామిల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉదయం నుండి వేద పారాయణం,ప్రాతఃకాల పూజలు,దీక్ష హెూమం,మహాన్యాస పూర్వక ఏకాదశ వార యంత్రాభిషేకం, మహాస్నపనము,గ్రామోత్సవము,వేద స్వస్తి,మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగము జరిగాయి. అలాగే సాయంత్రం వేద పారాయణం,ప్రాదోషకాల పూజలు,దీక్ష హెూమము,గణపతి హెూమము,సుబ్రహ్మణ్యస్వామి హెూమము, రుద్రహెూమము,సపరివార దేవతా హెూమములు,దాన్యాదివాసము, పుష్పాదివాసము,శయ్యాది వాసము,వేద స్వస్తి,మహా మంగళహారతులు నిర్వహించడం జరిగింది.బుధవారం సూర్యోదయ పూర్వం మంత్ర ప్రతిష్ఠ,బింబ ప్రతిష్ఠ,విగ్రహ ప్రతిష్ఠ,ప్రతిష్ఠాంగ హెూమములు భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించడం జరగనుంది.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సౌజన్యంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతోంది.శ్రీ పార్వతీ పరమేశ్వర ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తాదుల సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ వేడుకలలో స్వామి వారి భక్తులు,బసినికొండ గ్రామ ప్రజలు పెద్దఎత్తున శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు.కాగా రెండవ రోజు ఆలయంలో జరుగుతున్న వేడుకలకు మదనపల్లి డి.ఎస్.పి ఎస్.మహేంద్ర హాజరయ్యారు.ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి,తీర్థప్రసాదాలు అందజేశారు.

# చిట్వేలలో ఘనంగా 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలు




**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** 30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణమూర్తి ,ఆదేశాల మేరకు చిట్వేలు జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్, ఆధ్వర్యంలో ఎన్సిసి క్యాడేట్లచే 78వ ఎన్సిసి దినోత్సవ వేడుకలను ఘనంగా మంగళవారం, నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దుర్గరాజు,మాట్లాడుతూఎన్సిసిశిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి అలవాడతాయన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ ,మాట్లాడుతూ ఎన్సిసి దినోత్సవ వేడుకలలో భాగంగా "చెత్త బుట్టలను సరైన రీతిలో ఉపయోగించడం ఎలా" అనే అంశంపై సెమినార్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సెమినార్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్సిసి క్యాడెట్లు సాయి సుజిత్, భరత్, కార్తీక్, ముస్కాన్, రుకయ, వైష్ణవిలకు సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, దాత




జానీతో కలిసి బహుమతి ప్రధానం చేయడం జరిగిందన్నారు. తదనంతరం ఎన్సిసి క్యాడట్లతో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, దాత జానీ, ఎన్సిసి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మందుబాబులకు అడ్డాగా మారిన ధోబి ఘాట్

### హెూసూరు ఎల్లమ్మ గుడికి వెళ్లాలంటే మహిళలలో ఆందోళన

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల కేంద్రం లోని చిట్వేలి, గరుగుపల్లి, ప్రధాన రహదారి మైల పల్లె, కు వెళ్లే దారిలో ఓ చెట్టు కింద ధోబి ఘాట్, ఉంది అదే దారిలో అలిగేరు ఆనుకొని ఓసూరు ఎల్లమ్మ, గ్రామ దేవత కొలువు తీరు ఉంది. విశేష సందర్భాలలో మొక్కులు తీర్చుకునేందుకు ఎక్కువ శాతం భక్తులు అక్కడికి చేరుకుంటారు. అదే ధోబికాట్ వద్ద అలిగేరు బ్రిడ్జి పైన పొద్దు పోతే చాలు మందు బాబులకు అడ్డాగా మారింది. ఆ ఊరికి వెళ్లాలన్న అక్కడున్న గుడికి వెళ్లాలన్న మహిళలు ఆందోళన పడే పరిస్థితి ఏర్పడింది. పొద్దున మధ్యాహ్నం రాత్రి తేడా లేకుండా అక్కడే దోబి ఘాట్ పై కూర్చుని మందుబాబులు ఛిల్ చేస్తూ ఉంటారు. అదే కాక బ్రిడ్జిపై కూర్చొని రాత్రి పూట తాగిన మందు బాటిల్ కూడా పగలగొట్టి అలిగేట్లోచేస్తున్నారని. కనీసం ఏటిలో మునగాలన్న ఎక్కడ గాజు పెంకులు కూర్చుంటాయో అని ప్రజలు ఆ ఏటి లోకి దిగడమే ఆ బ్రిడ్జి వద్ద మానేశారు. ఇంకా నికా ఉండవలసిన సంబంధిత శాఖ అధికారులు మాత్రం మందుబాబులపై హడావుడి తప్ప ఇటువంటి మధ్యకాలంలో ఏమి చేసిన దాఖలాలే కనపడటం లేదు. అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం లేచింటా నుంచి రాత్రి 9 గంటల వరకు ఎవరో ఒకరు బ్యాచ్ గా తయారై ఛీల్ చేస్తూ ఉంటే మందుబాబులకు ఆ ప్రాంతం అడ్డాగా ఏమన్నా ఏర్పాటు చేశారన్న భావన చూసిన వారిలో కలుగుతుంది. గతంలో కూడా అలాగా మందు బాబులు ఉన్నప్పుడు సంబంధిత అధికారులకుసమాచారంఇచ్చిన తూతూ మంత్రంగా వారిని తీసుకువచ్చి వదిలేసారని విమర్శలు గొప్పమంటున్నాయి. ఆ ప్రాంతంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఒంటరిగా వెళ్లాలంటే



భయప్రాంతులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. మరి ఆ ధోబిక ఘాట్ను ఒక్క సూరి పరిశీలిస్తే తెలుస్తుంది. ఎక్కడ పట్టినా మందు బాటిళ్లు వాటర్ ప్యాకెట్లు ప్లాస్టిక్ గ్లాసులు తినుబండారాల చెత్త కాగితాలుదర్శనమిస్తాయి.రెండు రోజులకు ముందు ఆదివారం, గుడికి వెళదామని మహిళలు పోతూఉంటేమందుతాగుతూ ఆకతాయిలు పూలలో కేకలు వేశారని కనీసం గుడికి వెళ్లాలన్న ఆందోళన చెందే పరిస్థితి ఏర్పడిందని ఆ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గట్టి ఏర్పాట్లు చేస్తే తప్ప అక్కడ పూర్తిస్థాయిలో ఎవరు అక్కడ కూర్చోకుండా పగడ్బందీగా చేస్తే బాగుంటుందని ఆ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## క్లస్టర్ ఇంచార్జిగా విష్ణువర్ధన్ రెడ్డి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండల క్లస్టర్ ఇంచార్జిగా విష్ణువర్ధన్ రెడ్డిని ఎంపిక చేశారు. వారం రాయచోటిలోని ఎమ్మెన్నార్ కళ్యాణమండపంలో జరిగిన మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు సంబేపల్లి మండల క్లస్టర్ఇంచార్జిగాప్రమాణస్వీకారం చేశారు. సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జిగా ఎంపిక చేసిన మంత్రి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు నా ఎంపిక సహకరించిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు

## టిడిపి మండల శాఖ అధ్యక్షుడిగా శివ ప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** సంబేపల్లి మండల శాఖ టిడిపి అధ్యక్షుడిగా శివ ప్రసాద్ రెడ్డి ని ఎంపికచేసినట్లు తెలిపారు.మంగళవారం రాయిచోటి ఎమ్మెన్నాం ఫంక్షన్ హాల్లో జరిగిన మండల ,క్లస్టర్ యూనిట్, గ్రామ, బూత్ కమిటీ ప్రమాణ స్వీకారకార్యక్రమంలోమంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రిమండిపల్లిరాంప్రసాద్ రెడ్డి నన్ను మండల శాఖ అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు నా ఎంపిక సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతన్న మీకోసం సర్వేను పరిశీలించిన అధికారులు



**పెనగలూరు, మేజర్‌న్యూస్ :** పెనగలూరు మండలంలోని అనంతంపల్లి ముద్రపల్లి మరియు ఇండ్లూరు గ్రామాల్లో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని కే. శివశంకర్ సహాయ వ్యవసాయ సంచాలకులు, రాజంపేట, ఉద్యాన అధికారి సునీల్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఏడిఏ మాట్లాడుతూ రైతులు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్టు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించుకోవడం అందులో డిమాండ్ ఉన్న పంటలు పండించుకోవాలి. పంట మార్పిడి పాటించాలి. రాగులు, జొన్నలు సజ్జలు..కొర్ర లాంటి పంటలు పండించాలి. ఉద్యాన అధికారి శ్రీ సునీల్ మాట్లాడుతూ ప్రతి రైతు సాగులో టెక్నాలజీనీ అందిపుచ్చుకోవాలి అని తెలిపారు. అందుకే రైతుకు 90 శాతం మరియు 100 శాతం రాయితీతోడ్రిప్ పథకాన్ని అందిస్తున్నాము. పంటల పిచికారి డ్రోన్ లను ఉపయోగించి చేయాలి. అలాగే మామిడి బొప్పాయి పంటలు స్తానంలో డ్రాగన్, కోకో, కొబ్బరి పంటలను వేసుకోవాలి అని తెలిపారు. పండించిన పంటకు విలువ పెంచడానికి ప్రభుత్వ..ప్రైవేట్ భాగస్వామ్యంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థికసాయం చేసి రైతు అభివృద్ధికి తిరుపట్లుతుంది. కాబట్టి ఈ పథకాల కింద ఇంకా డబ్బులు జమ కానీ రైతులు మీ ఆధార్ కార్డు తీసుకొని సంబంధిత రైతుసేవ కేంద్రాల సిబ్బందిని కలిసి పరిష్కరించుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సుజనా, నరసింహ , మానస రైతులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

### – ఎయిడ్స్ వ్యాధి అంటుకునే వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి

### – డాక్టర్ రూబీన సమక్షంలో వైద్య పరీక్షలు




**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంతమంది రోగులకు డాక్టర్ రుబీనా సమక్షంలో వైద్య రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ రుబీనా మాట్లాడుతూ హెచ్ఐవి పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవికి గురికాకుండా చూసుకోవచ్చని, హెచ్ఐవి నివారణతోనే సోకకుండా చూసుకోవచ్చని తెలిపారు. సరేలే అనంతరం అలివేలి డిఆర్పి మాట్లాడుతూ హెచ్ఐవి కేవలం అను సురక్షిత లైంగిక సంబంధాలు హెచ్ఐవి ఉన్న గర్భిణీల నుండి బిడ్డకు కలుషిత రక్తము చింది ల ద్వారా మాత్రమే వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ నందు హెచ్ఐవి పరీక్షలు చేయించుటకు అందుబాటులో పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు ఇస్తామని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని హెచ్ఐవి నివారణకు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ, సిహెచ్ఓ సాల్ మోహన్, ఏఎన్ఎం అనిత, లింకు వర్కర్ ప్రసాద్, ఆశ వర్కర్లు నాగరాణి, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

## నార్చాల గురు ప్రసాద్ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అరవ శ్రీ ధర్,ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని నార్చాల త్రివిక్రమ్ తండ్రి నార్చాల గురు ప్రసాద్ మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యూష హైస్కూల్లో వేడుకగా కలర్స్ డే సంబరాలు

**పుల్లంపేట,మేజర్ న్యూస్ :** శ్రీ ప్రత్యూష హై స్కూల్ నందు మంగళవారం కలర్స్ డేవేడుకలను సంబరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు రకరకాలరంగులయొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వివరించారు. ఏ సీజన్లో ఎలాంటి రంగు గల బట్టలు ధరిస్తే బాగుంటుందో తెలియజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్, ప్రధాన ఉపాధ్యాయుడు గంజి సుబ్బ నరసింహులు, ఇన్చార్జిలు వాకచర్ల రవీంద్రబాబు, నూకల రాధ, ఉపాధ్యాయులురెడ్డమ్మ,శ్రావణి,దివ్య,బాబి,రజినిమొదలగు వారు పాల్గొన్నారు.



# లింగ సమానత్వంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

▪ అవగాహన ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా ▪ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పోస్టర్లు ఆవిష్కరణ ▪ హాజరైన డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** లింగ వివక్షపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి బాలికలపై సదాభిప్రాయాన్ని పెంపొందించడంలో మహిళా సమఖ్యా గ్రూప్ సభ్యులు ప్రత్యేక దృష్టిపెట్టాలని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక మదనపల్లి మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో లింగ వివక్ష నిర్మూలన దినోత్సవంపైసమావేశం జరిగింది. ఈ సమావేశానికి మదనపల్లి మండల ఏపీఎం కిజర్ ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్భాష,డిఆర్డిఏ పిడి నాగేశ్వరరావు, డిపిఎం ధర్మరాజు,సిడిపిఓ నాగవేణి,సూపర్వైజర్లు శ్వేత, కళావతి,రామ సముద్రం ఏపిఎం శివ, నిమ్మనపల్లి ఏపీఎం మురళి,వివో లీడర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ మహిళా సమఖ్యా గ్రూప్ సభ్యులురుణాలు తీసుకోవడంతో పాటు,బాధ్యతగా తిరిగిచెల్లించాలని స్పష్టం చేశారు. ఏదైనా అవసరాల కోసం బ్యాంకుల్లో రుణము తీసుకోవాలంటే అనేక షరతులకు లోబడి రుణం పొందాల్సి ఉంటుందని అయితే మహిళలకు ప్రభుత్వం ఆంక్షలు లేకుండా రుణాలు అందిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకుని సకాలంలో తిరిగి చెల్లించి మహిళా సంఘాలు బలోపేతమయ్యే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. స్థలాలు,ఇండ్లు లేని వారు దరఖాస్తు పెట్టుకుంటే అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని మహిళా సమఖ్యా గ్రూపు లీడర్లు,సభ్యులు సద్వినియోగం చేసుకొవాలని తెలిపారు. తద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపు బాధలకు ఉండవన్నారు. అనంతరంపీడీనాగేశ్వరరావు మాట్లాడుతూ మదనపల్లెలో లింగ వివక్ష దినోత్సవంపై ప్రజల్లో చైతన్యం తీసుకు రావడానికి,అన్ని ప్రభుత్వ శాఖలతో కలిసి ప్రజల్లోఅవగాహనర్యాలీని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికీ సమాజంలో లింగ వివక్షత జరుగుతోందని తద్వారా మహిళలు బాలికలు వివక్షకుగురవుతున్నసందర్భాలునిత్యం జరుగుతున్నాయనిచెప్పారు. వీటిని దూరం చేసే సదుద్దేశంతో ప్రభుత్వంఅనేకకార్యక్రమాలుతీసు కొచ్చిందన్నారు. ముఖ్యంగా స్త్రీ,పురుషుల మధ్య బాలికలబాల్యవివాహాలు,పిల్లలు చదువుల విష యంలోమార్పుతీసుకు రావడమేముఖ్యఉద్దేశ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో జాఫరున్నీషా,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాలకు లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమం

**ములకలచెరువు, మేజర్న్యూస్ :** ములకలచెరువుమండలకేంద్రంలోని మంగళవారం ఎంపీడీవో కార్యాలయం నుండి పెట్రోల్ బంక్ వరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో లింగ వ్యవస్థ (జెండర్) పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాలు మహిళాసంఘాలసభ్యులతోర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏపీఎం మధు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నుండి డిసెంబర్ 24వ తేదీ వరకు లింగ వ్యవస్థపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మొదటిరోజు ర్యాలీ, నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాలపాటు నాలుగు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటివారం ఆర్థిక సహకారంతో పరస్పర దృక్పథంతో మార్పులు, రెండవ వారం మహిళలు పురుషులకు వనరుల విషయంలో సమాన అవగాహన, మూడవ వారం మహిళలు బాలికలకు స్వేచ్ఛగా మాట్లాడే అవకాశం, నిర్ణయాల విషయంలో సమానత్వం, నాల్గవ వారంలో ఆర్థిక సామాజిక విషయాలలో నిర్ణయాలు తీసుకోవడంలో సమానత్వం తదితర అంశాలపైమహిళాసంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు స్త్రీ పురుషుల మధ్య సమానత్వం, ఆర్థిక రాజకీయరంగాలలోనిర్ణయాలు తీసుకునే విషయంలోసమానత్వం,అత్తమామలు, ఆడపడుచులు వరకట్న విషయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోఎంపీడీవో హరినారాయణ, వెలుగు సీసీలు, సంఘమిత్రాలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప దీక్ష ఆరోగ్యరక్ష

▪ అయ్యప్ప గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డిలు

▪ అయ్యప్ప మాలధారణ భక్తులకు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం భిక్ష ఏర్పాటు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అయ్యప్పదీక్ష ఆరోగ్యరక్ష అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారంరాయచోటి పట్టణం సుద్దలవాండ్లపల్లె రహదారి మార్గం అయ్యప్ప గుడి (మణికంఠ గిరి)లో జరిగిన ప్రత్యేక పూజలలో శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డిలుపాల్గొన్నారు. అయ్యప్ప మాలధారణ స్వాములకు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం వేళ భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ నియమాల తోరణ మన్నారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా ప్రతి వ్యక్తిని దైవ స్వరూపంగా భావించడమే దీక్ష పరమార్థ మన్నారు. గత జగన్ ప్రభుత్వ హయంలో రాయచోటి నియోజకవర్గంలో సి జి ఎఫ్ నిధులతో 20 ఆలయాలు, టి టి డి శ్రీవాణి ట్రస్ట్ తరపున 76 ఆలయాల ను మంజూరు చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాయచోటి పట్టణంలో వీరభద్ర స్వామి ఆలయ మాడ వీధులు,పశ్చిమ రాజగోపురం నిర్మాణాలు, సంబేపల్లె మండలంలో దేవరరాయి నల్లగంగమ్మ తల్లి , గుహేశ్వరి పసుపతినాథ ఆలయం, దేవపట్లమ్మ తల్లి ఆలయం, శెట్టిపల్లె లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,చిన్నమండెం మండలం లోని దేవగుడిపల్లె లక్ష్మీ నరసింహస్వామి ఆలయం,మల్లూరమ్మ ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని సుద్దలవాండ్ల పల్లె రహదారి మార్గంలో ఉన్న అయ్యప్ప ఆలయఅభివృద్ధికితనసహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రజలందరికీఅయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి రూ 1 లక్ష విరాళం అందించిన దేవనాథ రెడ్డి : పట్టణంలోని సుద్దలవాండ్లపల్లె రహదారి మార్గంలోని అయ్యప్ప స్వామి ఆలయానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథ రెడ్డి రూ 1లక్ష విరాళం అందచేశారు.

అయ్యప్ప స్వామి ఆలయ స్థల పరిరక్షణలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సేవలు ప్రశంసనీయం.. రాయచోటి–సుద్దలవాండ్లపల్లె రహదారి మార్గంలో నిర్మాణం కొనసాగుతున్న మణికంఠగిరి అయ్యప్ప స్వామి ఆలయానికి ఈ రోజు లభించిన స్థలం రూపుదిద్దు కోవడంలో అప్పటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారని అయ్యప్ప స్వామి భక్తులు గుర్తుచేసుకున్నారు. ఆలయ అభివృద్ధి, స్థల పరిరక్షణ,సంబంధితశాఖల అనుమతుల సాధనలో శ్రీకాంత్రెడ్డిచూపిన ఆసక్తి, అందించిన సహకారం వల్లే ఆలయ నిర్మాణం సాఫీగా సాగుతోందని భక్తులు తెలిపారు. ఆలయ స్థల పరిరక్షణకు ఆయన చేసిన కృషికి భక్తులు ప్రత్యేకంగా శ్రీకాంత్ రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సొసైటీ అధ్యక్షుడు బసిరెడ్డి స్వామి, ట్రెజరర్ మల్లన్న స్వామి, నాయకులు సుగవాసి శ్యామ్, వైఎస్ఆర్ సిపి మండల ఉపాధ్యక్షుడు కేతినేనితిరుపాల్ నాయుడు, పూలుకుంట జనార్ధన్ రెడ్డి,సురేష్ నాయుడు,రాజా యాదవ్ ,అమర, మల్లప్ప తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి



**రాయచోటి రూరల్, మేజర్న్యూస్ :** రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు మరియు సిబ్బంది త్రాగు నీరు కోసం చాలా రోజుల నుండి ఇబ్బంది పడుతుండగా ఈ విషయాన్ని మంత్రి మండిపల్లి ప్రసాద్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా కొద్ది రోజుల్లోనే బోర్ వెల్ వేసి మంగళవారం ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించినారు. అలాగే కళాశాలలో నిరుపయోగంగా ఉన్న ఓపెన్ బిల్డింగ్ ని త్వరలో పూర్తి చేస్తామని మరియు మినీ ఆడిటోరియంను నిర్మిస్తానని హామీ ఇచ్చారు ముందుగా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మునియా నాయక్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని మంత్రి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా స్వాగతం పలికారు.



# పరిశుభ్రతపై చైతన్యం నింపేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులు



**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :** రైల్వేకోడూరునియోజకవర్గంలోని ఓబులవారి పల్లె మండలం ముక్కావారిపల్లి ఏపి ఆర్ గురుకుల బాలుర పాఠశాలలో పిజిటి గణితం ఉపాధ్యాయులు దక్కిలి సుబ్రహ్మణ్యం విద్యార్థుల్లో పరిశుభ్రతపై చైతన్యం నింపేందుకు కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ప్రభుత్వ సలహాదారు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు స్ఫూర్తితో ప్రిన్సిపాల్ పి నరేష్, ఏటిపి శ్రీ యస్ రియాజుద్దీన్ ప్రోత్సాహంతో విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికిఈకార్యక్రమందోహదపడుతుందని తెలిపారు.

# రాజంపేట సబ్ జైల్ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్

**రాజంపేట మేజర్న్యూస్:** రాజంపేట పట్టణంలోని సబ్ జైలు ను సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ మంగళవారం ఆకస్తికంగా తనిఖీ నిర్వహించారు. జైలలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలను ఆయన పరామర్శించారు. అనంతరం ఖైదీలకు అందుతున్న న్యాయ సహాయం గురించి తెలుసుకొని వారికి ఎలాంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి ఆరోగ్య సమస్యలను, ఆహారాన్ని సరైన సమయంలో అందిస్తున్నారా పలు విషయాలను ఆరా తీశారు. ఖైదీలకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించి, న్యాయవాదులు లేని ఖైదీలకు ప్రభుత్వ న్యాయవాదులను నియమిస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పి కాశీ విశ్వనాథ్, జైలు సూపరింటెండెంట్ ఇంతియాజ్, జైలు సిబ్బంది,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత,ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత

– తెలుగుదేశం సీనియర్ నేత సుకుమార్ బాబు వెల్లడి



**రామసముద్రం,మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత,ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుకుమార్ బాబు పేర్కొన్నారు.మంగళవారం పుంగనూరు పట్టణం హైస్కూల్ వీధిలో వర్షాల కారణంగా కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది.దీంతో విశ్రాంత డిఎస్పి,టిడిపి నేత సుకుమార్ బాబు ఆదేశాల మేరకు 24వ వార్డు పరిధిలో పారిశుధ్య కార్మికులు చెత్తాచెదారం తొలగించి,పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం సుకుమార్ బాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ముున్ముందు ఇటువంటి నాయకుడి నాయకత్వం ఎంతో అవసరమన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే సుకుమార్ బాబు భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం సుకుమార్ బాబు మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు,యువ మంత్రి లోకేష్ బాబు స్ఫూర్తితో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పెండ్యాల విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవం



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని పీఎంఆర్ కాంప్లెక్స్‌లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెండ్యాల విజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ గురువారము రైల్వే కోడూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పెండ్యాల విజయ్ కుమార్ మరియు పాలకవర్గ సభ్యులు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవ మండపంలో ప్రమాణస్వీకారం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ డూండీ రాకేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి ఆర్యవైశ్యులందరూ మిత్రులు, స్నేహితులు, బంధువులు అందరూ వచ్చి మా పాలకవర్గాన్ని ఆశీర్వదించి అనంతరం విందును ఆరగించాలని వారు తెలిపారు.

# మాజీ ఎంపీపీ కందుల గుండయ్య నాయుడు మరణం శోచనీయం

పంతగాని నరసింహ ప్రసాద్

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** కందుల గుండయ్య నాయుడు , తెలుగుదేశం పార్టీలోఒకమంచిలీడర్‌గా,ముక్కుసూటినాయకుడిగాగతనాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశంపార్టీజెండాను మోస్తూ మాలాంటి వాళ్లలో ఉత్సాహాన్ని నింపుతూ ఆదర్శంగానిలిచిన నాయకుడని అని అంటూ తెలుగుదేశం రాష్ట్ర సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, భావోద్వేగాని లోనయ్యారు. గుండయ్య నాయుడు, పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని నింపాలని కోరుకుంటూ నివాళులు అర్పించారు.



# అన్నదాతల ఆదాయంను రెట్టింపు చేయడం కొరకే రైతన్న మీకోసం కార్యక్రమం

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని రాచగుడి పల్లి గ్రామపంచాయతి. గ్రామాల్లోనేడునుండిరైతన్న మీకోసం కార్యక్రమం ను ఆశయాలు,ఆలోచనల మేరకు,ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం నిర్వహించడం జరిగింది సచివాలయ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్. అమరావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతన్న మీ కోసం కార్యక్రమంను నేడు అనగా 24 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు 6 రోజుల పాటు వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు మరియు గ్రామ స్థాయి లో పని చేస్తున్న సిబ్బంది ఆయా గ్రామాల్లో ఉన్న ప్రతి రైతు కుటుంభం ఇంటికి వెళ్లి మన ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వివరాలను మరియు పంచ సూత్రాలను రైతు కుటుంబాల ఇంటికి వెళ్లి వారితో చర్చించడం జరింది అన్నారు.గ్రామాల్లో ఆయా రైతు కుటుంబాల సంఖ్య ను బట్టి రెండు లేదా మూడు బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. బృందం సభ్యులు (సిబ్బంది)రైతు ఇంటికి నేరుగా వెళ్లి ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన వివరాలను,పంచ సూత్రాల గురించి వివరించి %ూ¬×మీ% యాప్ లో వివరాలను అప్డేట్ చేసి ఉన్నతాధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంజరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయం,ఉద్యానం, పాడి పరిశ్రమ,నీటి పారుదల,విద్యుత్ శాఖ,రెవెన్యూ శాఖ ,మరియు అనుబంధ శాఖల సిబ్బందితో రైతు కుటుంబాలను



స్వయంగా వారి ఇంటికి వెళ్లి అన్ని విషయాలను తెలుసుకుని రైతులతో చర్చించడం జరుగుతుంది అన్నారు.ఇందులో భాగంగానే పంచ సూత్రాల గురించి చర్చించి రైతు ల ఆదాయాన్ని రెట్టింపు చేసి,రైతుల అభ్యున్నతి కొరకు పాటు పడేవిధంగా ఒక్కొక్క టీం( బృందం )రోజుకు 30 మంది రైతు కుటుంబాలను కలిసి వారితో పంచ సూత్రాలు అనగా నీటి భద్రత( పొదుపు),డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వము నుండి మద్దతు గా ప్రభుత్వం ద్వారా అమలు చేసే అన్నదాత సుఖీ భవ,పియం కిసాన్ పథకం,వివిధ రకాల పథకాల వివరాలను చర్చించి, వివరాలు సేకరిస్తాం తెలిపారు.అలాగే ఎవరికైనా కిసాన్ పథకం పడక పోతే వారికి ఎందుకు పడలేదు చెక్ చేసి వివరంగా తెలియచేస్తామన్నారు ఆధార్‌తో పాస్ బుక్ ఖాతా నెంబర్‌తో క్రాఫ్ రిజిస్టేషన్ చేయడం జరుగుతుంది అన్నారు సాగు నీటి యాజమాన్యం సాగునీటి పద్ధతులు పాటించాలి ఓ.సి. బి సి. 90./.సబ్సిడీ యస్ సి.య స్. టీ. 100./.సబ్సిడీ డ్రిఫ్ ఇరిగేశన్ కావాల అన్న వారు దరఖాస్తు చేసుకో వచ్చు ఇంతకముందు చీనా చెట్లు మామిడిచెట్లు తీసుకోకున్నా ఉన్న వారు ఇపుడు ఉపాధి హామీలో జాబ్ కాడ్.ఉంటేవారికి మామిడిచెట్లు.ఛీనిచెట్లు. సబ్సిడీలో అన్ని పరికరాలు ఇప్పి స్తాం అన్నారు ప్లాటేషన్ కాకుండా చీనా చెట్లు మామిడిచెట్లు కు సబ్సిడీ లో డ్రిఫ్ ఇరిగేశన్ కు దరఖాస్తు చేసుకో వచ్చు 90./. బిందు సేద్యం మైక్రోఇరిగేశన్ సబ్సిడీలో మేలైన విత్తనాలు మే జూన్ జులై.నెలలో జనుము. జీలగా. పిల్లిపెసర సబ్సిడీ లో ఇస్తాము అన్నారు. ఇప్పుడు రైతు సేవా కేంద్రంలో జింక్ సబ్సిడీకిఉన్న దిఆ వసరం ఆయనవారుతీసుకోవచ్చు.ఈమధ్యలోనే యూరియ అయిపోయినది నూగు సీజన్ కు ఇవేట్ పెట్టాము వస్తుంది ఉద్యన పంటలు కొత్తగా వేయాలంటే సబ్సిడీకి తే పిస్తామన్నారు మామిడి. సినా. అరటి దానిమ్మ. కొత్తగా వెదురు సబ్సిడీ తో ఇసుక నెలలు ఉన్న వారు మాదగ్గర కువస్తే మేము దరఖాస్తు చేస్తాము అన్నారు పకృతి వ్యవసాయం ఇప్పుడు కొంత మంది ఏరువులు పురుగు మందులు వాడుతన్నారు దాని నుండి పకృతి వ్యవసాయం వైపు మారాలి నేలను కాపాడు కోవాన్నా మన ఆరోగ్యం కాపాడుకోవాన్నాపకృతి వ్యవసాయం చేయాలి ఐసీఆర్.పీలు ఉన్నారు. ఐసీఆర్పీ చంద్ర కళ పకృతి వ్యవసాయం గురించి గణజీవ అమృతం. జీవవ అమృతం చేసే విధానాన్ని రైతులకు క్లుప్తం గా వివరించారుఈకార్యక్రమంలో రైతులు సచివాలయ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్. అమరావతి ఐసీఆర్పీ. చంద్ర కళ. అరుణ.పాలొగొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

**రాజంపేట మేజర్‌న్యూస్:** విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చేపట్టబోయే ఎస్ఎఫ్ఐ రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహజిల్లా కార్యదర్శి రమణలు కోరారు. మంగళవారం పట్టణంలోని స్థానిక ఐటిఐ కళాశాల విద్యార్థులతో కలిసి మహాసభల గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూర్ వేదికగా డిసెంబర్ 7, 8 తేదీల్లో జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. బకాయిలు ఉన్న ఫీజులు,రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభు త్వం వెంటనే విద్యార్థులు సమస్యలు పరిష్క రిం చాలని పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవు న్నారు. నిర్వహించే మహాసభలకు అధ్యక్షున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలోఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, ఎస్.ఎఫ్.ఐ నాయకులు వేణు ఇర్ఫాన్,విజయ్, జస్వంత్, హేమంత్, వెం కట ,ఇస్మాయిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థులకు మంగళవారం హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో డా.రమేష్ నాథ్ లింగుట్ల రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సహకారంతో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రముఖ నిపుణులు రత్న శేఖర్ విద్యార్థులకు సిపిఆర్ పై ప్రథమ చికిత్స వంటి విషయాలపై క్లుప్తంగా వివరించారు. గుండె ఆగిన సమయంలో సిపిఆర్ చేయడం వలన ప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. హెల్పింగ్‌మైండ్స్‌వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ సిపిఆర్ పై అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, అధ్యాపకులులక్ష్మీనారాయణ,కృష్ణప్ప, జయ చంద్రారెడ్డి,రేష్మ,అల్తాఫ్‌భాను,నిర్మలమ్మ, నోములమ్మ, విద్యార్థులు,హెల్పింగ్ మైండ్స్ ములకలచెరువు ఇంచార్జ్ ముస్తఫా పఠాన్, సంస్థ సభ్యులు సునీల్,అబ్దుల్లా,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా చైతన్య సదస్సు

**పీలేరు, మేజర్‌న్యూస్ :** పీలేరు మండలం ఇందిరమ్మ కాలనీ లోని అంగన్వాడి కేంద్రం లో పీలేరు మండల న్యాయ సేవాధికారి కమిటీ ఆధ్వర్యంలో మహిళ లపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా చైతన్యసదస్సునిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఐసిడిఎస్– సీడీపీఓ రాజమ్మ మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు సమాజంలో నేటికీ ఇంట,బయట శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక వేధింపులు ఎదుర్కుంటున్నారని, అలాగే కుటుంబములో ఎదురయ్యే సమస్యలకు 2005 వ సం లో వచ్చిన గృహహింస చట్టం ఉపయోగించు కోవాలని, ఇందుకోసం జిల్లాస్థాయిలో వుండే ప్రొటెక్షన్ ఆఫీసర్ సహకారం తో రక్షణ పొందాలని తెలిపారు. 1994 వ సం లో వచ్చినగర్భస్థ లింగనిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం వైద్యశాలలో స్కానింగ్ సెంటర్ ద్వారా లింగ నిర్ధారణ చేస్తే చట్ట ప్రకారం నిర్ధారణ చేసినవారికి, ప్రోత్సహించిన వారికి 3 సం రాలు జైలు శిక్ష, 10000/ర లు జరిమానాతో బాటు హాస్పిటల్ లైసెన్సర్‌ద్దు చేయడం జరుగుతుందని చెప్పారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 1098 కాల్ చేస్తే వెంటనే వివాహాన్నిఆపడంతో బాటు కాల్ చేసినవారిపేర్లనుగోప్యంగాఉంచుతారని తెలిపారు. అంతేగాకుండ 1976 వ సం లో వచ్చిన స్త్రీ, పురుషుల సమానవేతనాల చట్టంప్రకారం ఒక హక్కుగాపోరాడిసాధించు కోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కే. గట్టప్ప పీలేరు, ఓబులరెడ్డి– హెడ్మాస్టర్ఇందిరమ్మ కాలనీ,స్వర్ణ– సూపెర్వైసరు– ఇందిరమ్మకాలనీ, మరియుఅంగన్వాడీ టీచర్స్, స్కూల్ టీచర్స్, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# డిమాండ్ ఆధారిత పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



### అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ లక్ష్మీ మాధవి.

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్ :** డిమాండ్ ఆదారిత పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ శాఖ కడప ఏడి లక్ష్మీ మాధవి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఒంటిమిట్ట మండలంలోని నరసన్న గారి పల్లె, గంగ పేరూరు గ్రామాల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతాంగాని లాభాల బాట నడిపించి దిశగా వ్యవసాయం ఉద్యాన పశుసంవర్ధక మత్స్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర జీఎస్డిపిలో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే దిశగా స్వర్ణాంధ్ర 2047 కి అనుగుణంగా మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించి 2047 నాటికి 308కోట్లు ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రజల తలసరి ఆదాయం 55 లక్షలు గా చేయాలని ప్రభుత్వా లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మన రాష్ట్రం వ్యవసాయం అనుబంధ రంగాల్లో సగటున సంవత్సరానికి 10 శాతం వృద్ధిరేటు సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది . అదే విధంగాసమాజంలోనేడుమారుతున్న ఆహార అల వాట్లకుఅనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది పంటల మార్పిడి పాటించాలి రాగులు జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాటికి మళ్లీ డిమాండ్ వచ్చింది చిరుధాన్యాల సాగు మరింత పెరగాలి ప్రకృతిలో వచ్చే వాతావరణ పట్టుకునే పరిష్కార మార్గంగాప్రకృతివ్యవసాయ పద్ధతులు అవలంబిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యవసాయ శాఖ ఏడి లక్ష్మీ మాధవి తెలిపారు.అదేవిధంగా రైతాంగానికి ఉన్న సమస్యలను తెలుసుకొని అందుకు అందుకు అనుగుణంగా పూర్తిస్థాయి కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని రానున్న కాలంలో రైతాంగానికి పెద్ద ఎత్తున మేలు చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని పథకాలను రైతాంగానికి ముఖ్యంగా నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత పంటలు ,అగ్రిటెక్ మరియు ప్రభుత్వం నుంచి సరైన మద్దతు ధర మరియు ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చే వివిధ రకాల పంచ సూత్రాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే దిశగా వ్యవసాయ విప్లవాత్మకమార్పులకుచర్యలుచేపట్టనుందని స్థానిక వ్యవసాయ అధికారిని మంజులా రాణి తెలిపారు.

# విత్తనాల ఎంపికలు నాణ్యత పాటించాలి

### జిల్లా వ్యవసాయ సంచాలకులు శివ నారాయణ



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్** : లక్కిరెడ్డిపల్లె మం డలంలోని మద్దిరేవుల గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని విత్తనాల ఎంపికలో రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవా లని జిల్లా వ్యవసాయ సంచాలకులు శివ నారా యణ పేర్కొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట పొలాలను పరిశీలించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పలు సూచనలు .రబీ సీజన్‌లో పంటల ఎంపిక, విత్తనాల నాణ్యత, రోగ నిరోధక రకాల వినియోగం రైతులు నాణ్యత పాటించాలని నేల ఆరోగ్య కార్డుల ఆధారంగా ఎరువుల వాడకం నానో ఎరువుల ప్రయోజనాలు మరియు స్ప్రే పద్ధతులు పంటలో పురుగుమందుల అధిక వినియోగం తగ్గింపు నీటి నిర్వహణ, మైక్రో ఇరిగేషన్ ప్రాముఖ్యత పంటలలో సమగ్ర కీటక నిర్వహణ పద్ధతులు అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, పంట బీమా ఆర్ బి కే, సేవల వినియోగం, వ్యవసాయ యంత్రాల సబ్సిడీ పథకాలు వంటి విషయాలను రైతులకు వివరిం చారు. రైతులు పంటల నష్టం, ఎరువుల అందు బాటు, మార్కెట్ ధరలు మొదలైన సమస్యలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగాగ్రామంలోని రైతులకు వివిధ పంటలపై సాంకేతిక పరిజ్ఞానం కల్పిస్తూ పోషకాహార పంటల ప్రోత్సాహకంపై విశేషంగా తెలియజేశారు.అంతేకాకవ్యవసాయ విస్తరణ సేవ లనుమరింత బలోపేతం చేయడానికి, ప్రతి రైతుకు సకాలంలోసమాచారంచేరేలా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మోహన్‌మండలఅగ్రికల్చర్ఆఫీసర్ జి. రాజకు మారి, వీఏహెచ్ మల్లికార్జున రైతులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన కూటమి శ్రేణుల సంబరాలు

### ఫలించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కృషి



**పీలేరు మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మదనపల్లి జిల్లా తోపాటు పీలేరు రెవెన్యూ డివిజన్ చేస్తారని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చినందుకు కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.పీలేరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో బాణ సంచాలు పేల్చి చంద్రబాబు గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల్లో మదనపల్లి, పీలేరు, పుంగనూరు తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రజలకు అనుకూలంగా ఇచ్చిన హామీలు నెరవేర్చారని అన్నారు.మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మదనపల్లి, తంబళ్లపల్లి, పుంగు నూరు, పీలేరు నియోజక వర్గాల్లో ఎన్నోసభలు, సమావేశాలు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు పలుసార్లు విన్నవించడంతోపాటు అసెంబ్లీలో సైతం తన బాణిని వినిపించారని, అహర్నిశలు ఆయన చేసిన కృషి ఫలించిందని, పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలే పరమాదిగా పని చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు కూటమి శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, అనుబంధ సంఘాలు, నల్లారి అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగిద్దాం...పర్యావరణాన్ని కాపాడుదాం

### – ఆదిత్య ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : ప్లాస్టిక్ నిర్మూ లిద్దాం,పర్యావరణాన్ని కాపాడుదామని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పేర్కొన్నారు.ఎన్.సి.సి డేని పురస్కరించుకుని ఆదిత్య ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట గ్రామం నందు ఏడు రోజులు పాటు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా రెండవ రోజు మంగళవారం ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు అనే అంశంపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి,మన ఆరోగ్యానికి,పశువులకు, పక్షులకు మరియు జలవనరులకు కలిగే తీవ్రమైన హానిని ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు వివరిం చారు.ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు నదులు,భూగర్భ జలాన్ని కాలుష్యం చేయడమే కాకుండా నేల సారతను కూడా తగ్గిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడొద్దు – వస్త్ర సంచులు వాడండనే సందేశంతో గ్రామ ప్రజలకు వస్త్ర సంచులను పంపిణీ చేశారు.ప్లాస్టిక్ కవర్లకు బదులుగా వస్త్రసంచులను ఉపయోగించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.చిన్న మార్పు పెద్ద ఫలి తాన్నిస్తుందని,ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెప్పి,వస్త్ర సం చులు వాడటం ద్వారా మనం ప్రకృతిని కాపాడగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కమిటీ సభ్యులు ఎస్.గోపి,ఎస్.జాఫర్ షరీఫ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని పెద్ద దర్గాలో ప్రార్థనలు



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** రాయలసీమ రైతులను ఆదుకోవాలని వేడు కుంటూమైనారిటీ నాయకులు కడపలోని అమీన్ పీర్ పెద్ద దర్గాలో ప్రార్థనలు చేశారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు పెద్ద దర్గాను సందర్శించి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని,ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటలు తమ ఆశలపై నీళ్లు చల్లడంతో రైతులు దిగులతో చతికిలబడ్డారని ఉన్నారు.ఈ కష్ట సమయంలో అన్నదాతను ఆదుకునేందుకు ప్రభుత్వాలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని దర్గాలో ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. రాయ లసీమజిల్లాల్లోవరి,టమోటా, మామిడి,బొప్పాయి, ఉల్లి,మొక్కజొన్న సాగుచేసిన రైతులుగిట్టుబాటుధరలులేకకోలుకోలేనివిధంగా దెబ్బతిన్నారని,దైవం, ప్రభు త్వాలసహకారంలేకపోతే దుర్భిక్ష పరిస్థితులు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాదర్ బాషా,అమీన్ పీర్,సమీ పాల్గొన్నారు.

# పూలుకుంటలో రైతన్న మీకోసం కార్యక్రమం

### హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి శివన్నారాయణ



**గాలివీడు,మేజర్ న్యూస్** : మండలంలోని పూలుకుంట గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారిజి.శివన్నారాయణ మాట్లాడుతూ రైతులు అవలంబించాల్సిన అయిదు కీలక సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల ఎంపిక, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు పథకాలు గురించి రైతులకువివరించారు.అనంతరం డీపీఎం మోహన్ సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో టీఏ నవంత్ బాబు, మండల వ్యవసాయ అధికారి గౌతమి, వ్యవసాయ శాఖ నుండి సాహెబ్ పీర్,ఆర్ ఎస్ కే అసిస్టెంట్ వినోద్, పలువురు సీఆర్పీలు,రైతులు పాల్గొన్నారు.

# కందుల గుండయ్య నాయుడుకి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీ ధర్ ముక్కా వరలక్ష్మి

**చిట్వేలి, మేజర్‌న్యూస్** : చిట్వేల్ మండలం కె కందులవారిపల్లి ,గ్రామనికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ కందుల గుండయ్య నాయుడు, మరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాలవేసినివాళులుఅర్పించినప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,,రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ , కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి , అనంతరం గుండయ్య నాయుడు,సేవలనుస్మరించుకుంటూ,ఆయనకుటుంబ సభ్యులను పరామర్శిం చి ఆయన మరణం పట్ల తమ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పార్టీ తరఫున, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో , రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ, మాదాసు నరసింహ ,కూటమి నాయుకులు పాల్గొన్నారు.



# అటవీ భూములు అన్యాక్రాంతం చేసినా, ఎర్రచందనం జోలికి వెళ్తే కఠిన చర్యలు



కర్నూలు రేంజ్ సీసీఎఫ్ కృష్ణమూర్తి

**సిద్దవటం,మేజర్‌న్యూస్ :** అటవీ భూములు అన్యాక్రాంతంచేస్తే కఠిన చర్యలు తప్పవని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కర్నూలు రేంజ్ సీసీఎఫ్ కృష్ణమూర్తి హెచ్చరించారు. మండలకేంద్రమైన సిద్దవటం కోటలోకి మొదటి మండపం, రెండవ మండపం, డంకా నగర్, హజరత్ సయ్యద్ షా బిస్మిల్లా షా ఖాద్రి దర్గాను సందర్శించి ప్రార్ధనలు చేశారు. అలాగే సొరంగ మార్గం ద్వారా పెన్నానది లోని అందాలను బయనాకులర్ తో తిలకించారు. అలాగే సిద్దవటం రేంజ్ లోని సాహెబ్ బావి బేస్ క్యాంపును మంగళవారం కర్నూలు రేంజ్ సీసీఎఫ్ కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లంకమల అభయారణ్యం పర్యటన నేపథ్యంలో పరిశీలించడం జరిగిందన్నారు. ఎర్రచందనం జోలికి వెళ్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమని ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. సిద్దవటంలో ఎకో టూరిజం ను అభివృద్ధి చేస్తే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పెన్నానదిహైలెవల్‌వంతెనపై లైటింగ్, పెన్నానదిలో పర్యాటకఅందాలనుతిలకించేందుకు, పర్యాటకు





లను ఆకర్శించేలా టెంట్లు ఏర్పాటు, కోటలో లైటింగ్ ఏర్పాటు చేస్తే పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో సందర్శించి ఎకో టూరిజం అభివృద్ధి చెందుతుందన్నారు. లంకమల అభయారణ్యంలోని సిద్దవటం రేంజ్ లోని సాహెబ్ బావి బేస్ క్యాంపు, టైగర్ జోన్ లను మరింతగా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అటవీ అందాలు, పర్యావరణాన్ని పర్యాటకులు తిలికించేలా సౌకర్యాలు ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతితో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప డిఎఫ్ఓ వినీత్ కుమార్, సిద్దవటం రేంజర్ కళావతి, డిప్యూటీరేంజర్ఓబులేసు, ఫారెస్ట్ బీటు, అసిస్టెంట్ బీటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను తీర్చిన చమర్తి జగన్ మోహన్ రాజు



చమర్తికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణ ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని చమర్తి ఆదేశించారు.మంగళవారం విద్యుత్ నగర్ 21వ వార్డు నందు బోర్ వెల్ వేయించి తద్వారా త్రాగునీటి సమస్యను తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు తీర్చారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తాగునీటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.నీటి వృథాపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా ఆయనఆదేశించారు.అదేవిధంగా అడిగిన వెంటనే స్పందించి దాహార్తిని తీర్చిన చమర్తికి పట్టణ ప్రజలుకృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ



హరిప్రసాద్, గుగ్గిళ్ల చంద్రమౌళి,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య,కౌన్సిలర్ తుపాకుల అశోక్, గుణకల చిన్న,తోట నవీన్ కుమార్, సంగరాజు నరసింహారాజు,కోనేటి రమణ, కుంచపు వెంకటస్వామి,భాను నందు,హరిచరణ్, విద్యుత్ నగర్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ రైతులకు ఓ వరం



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ రైతులకు ఓ వరం అని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం సంబేపల్లి మండలం లోని పీఎన్ కాలనీ గ్రామం నగరిలో 'అన్నదాత సుఖీభవ' ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజలకు ఇచ్చిన మాట మా ప్రభుత్వానికి పరమ వ్రతం. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని వరుసగా అమలు చేస్తోందన్నారు. రైతన్నల కోసం రూపొందించిన అన్నదాత సుఖీభవ పథకం ఆ దిశగా పెద్ద అడుగు" అని మంత్రి పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు సంవత్సరానికి ?20,000 రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం ఇప్పటికే ఆగస్టు, నవంబర్ నెలల్లో రెండు విడతలుగా 14,000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు.

అన్నదాత సుఖీభవ ఇంటింటా ప్రచార కార్యక్రమానికి శ్రీకారం : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రయోజనాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలన్న లక్ష్యంతో దృఢ సంకల్పంతో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న మంత్రివర్యులను మహిళలు హారతులతో, ఘన స్వాగతం పలికారు.మంత్రి రైతుల ఇళ్లకు వెళ్లి అన్నదాతసుఖీభవపథకంవివరాలు తెలియజేశారు. "రైతుసంక్షేమం టిడిపి మూల సిద్ధాంతం అన్నారు. మా పార్టీ జెండాలో నాగలి గుర్తు ఉండటమే రైతుల పట్ల మా అంకితభావానికి ప్రతీక అని తెలియజేశారు.పథకం పొందని రైతులు సంబంధిత అధికారులను సంప్రదించి, అవసరమైన సమర్పిస్తే అన్నదాత సుఖీభవకు అర్హులవుతారు అన్నారు. గ్రామంలో ఉన్న స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు



- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోంది
- వైసిపి పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు
- అన్నదాత సుఖీభవ ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి



తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, రాయచోటి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మట్టి శ్రీనివాసులు నాయుడు, టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి ,కొండమర్ల రామచంద్ర నాయుడు, సుబ్బరాజు యాదవ్, మనోహర్ రెడ్డి, కాటమరాజు బొడ్డు భాస్కర్, సుబ్బారెడ్డి పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల రోడ్డుకు కంపచెట్లు తొలగింపు..

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె క్రాస్ రోడ్ నుండిఆదర్శపాఠశాలవరకురోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు వార్తలు ప్రచురితమయ్యాయి. దీనిపై స్పందించే స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి వెంటనే పారిశుధ్యం పనులు చేపట్టాలని ఆదేశించారు. హాయ్ నాదేశాల మేరకు మంగళవారం పంచాయతీ కార్యదర్శిలుఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసరావు, పద్మావతి, భాస్కర్ లు పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు.సమస్యపరిష్కారం కావడంతో ఎంఈఓ త్యాగరాజు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్, హై స్కూల్ కమిటీచైర్మన్‌శివకుమార్, ఆర్ఎంపీ డాక్టర్ మున్నా, వైకాపా నాయకుడు ఆధార్‌మల్లి, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# కష్టపడిన ప్రతి టిడిపి కార్యకర్తకు న్యాయం

పోలంరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తంబళ్లపల్లె పరిశీలకుడు పోలంరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం మల్లయ్య కొండ కింద టిడిపి మండల కమిటీ ఎన్నిక ప్రక్రియ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణకుమారుపేరని గ్రూపు రాజకీయాలు తగవని కార్యకర్తల అభిప్రాయ సేకరణతో అధిష్టానం ఆదేశాల మేరకు మండల కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. కార్యవర్గం ఎవరైనా ప్రతి కుటుంబ సభ్యుడు పార్టీ ఆదేశాలకు కట్టుబడి ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించడానికి కృషి చేయాలని పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుండెల్లో పెట్టుకుంటుందని హితవు చెప్పారు. స్పెషల్ అబ్జర్వర్ ఆర్టీసీ జోన్ చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ పార్టీలో అలకలు మాని ఐకమత్యంతో పని చేయాలని మండలంలో అన్ని విభాగాలలో మొత్తం 974 మంది పార్టీ పదవులు ఉంటాయని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ పదవులు కోసం కచ్చితంగా సభ్యత్వంతో పాటు కే ఎస్ ఎస్ సభ్యుడై ఉండి పార్టీ కోసం కష్టపడి ఉండాలన్నారు. మండల అబ్జర్వర్ టీజే వెంకటేష్ మాట్లాడుతూఅధిష్టానంఆదేశాలమేరకుమండల కమిటీ ఎన్నిక జరుగుతుందని గతంలో జరిగిన గ్రామ కమిటీలలో లోటుపాట్లు ఉంటే మా దృష్టికి తెస్తే పునః పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం మండల పార్టీ కన్వీనర్ పోస్ట్ కు సుమారు 13 మంది దరఖాస్తు చేసుకోగా క్లస్టర్ ఇంచార్జీలు, మండల కమిటీ సభ్యులుగా దరఖాస్తు చేయడానికి టిడిపి సభ్యులు పోటీలు పడ్డారు. మండల కమిటీ ఎన్నికలకు వచ్చిన దరఖాస్తులు అధిష్టానం పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారని నాయకులు, కార్యకర్తలు గ్రూపులు వీడి పార్టీ పటిష్టతతో బాటు ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,రాజంపేట తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, పెద్దేరు ప్రాజెక్టు చైర్మన్ కొటాల శివకుమార్,రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసి ధర్నాయుడు,మండల ఉపాధ్యక్షుడుకృష్ణమూర్తినాయుడు,తెలుగుయువతనియోజకవర్గం ఉపాధ్యక్షుడు నరసింహులు, క్లస్టర్ ఇన్చార్జీలు కాలా నారాయణ,బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, పురుషోత్తం, మీసాల భాస్కర్ నాయుడు, వీరాంజనేయులు,మాజీ జెడ్పిటిసి రామచంద్ర, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి మండల తేదేపా అధ్యక్షునిగా యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి ,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షునిగా మంగళవారం నాడు రాయచోటిలోని ఎం యన్ ఎమ్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం రాష్ట్ర రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మరియు సహకరించిన మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంత్రి సోదరులు సహాయంతో ఇప్పటికే లక్కిరెడ్డిపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని లక్కిరెడ్డిపల్లి మండలంలోని ప్రజలకు ఎలాంటిసమస్యలుఉన్నతమదృష్టితీసుకు వస్తే మంత్రి సోదరులు సహాయంతో సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. మండల తేదేపాఅధ్యక్షులుగాతనపైబాధ్యతమరింతగాపెరిగిందనిశక్తి వంజనం లేకున్నా మండలాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులోఉండివారిసమస్యలుపరిష్కరించే టందుకు కృషి చేస్తామని తెలియజేశారు.లక్కడిపల్లిమండలఅధ్యక్షునిగాఎన్నికైన యనుమల మదనమో హన్‌కు తెలుగుదేశంనాయకులు కార్యకర్తలు, అభిమానులు దృశ్యాలవ లతోగజమాలలతోసత్కరించిఅభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మండిపల్లి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై చర్చ,బకాయిలు చెల్లించాలని డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరులో పార్యశుద్ధ కార్మికులకు బకాయి జీతాలు,పిఎఫ్, ఇఎస్ఐ వెంటనే చెల్లించి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఆర్ యం టి యు డిమాండ్ చేశారు. స్థానిక మంగళవారం ఆర్ ఎమ్ టి యు అన్నమయ్య జిల్లా కన్వీనర్ కామ్రేడ్ దాసరి జయచంద్ర పంచాయతీ కార్యాలయం నందు కార్మిక సమస్యల గూర్చి టీడీపీ జిల్లా నాయకులు పోతురాజు నవీన్ అన్నతో చర్చలు జరిపారు.వారు సానుకులముగా స్పాండించడం జరిగింది.కార్మికులనుదేసించి కామ్రేడ్ దాసరి జయచంద్ర మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లకు,8 నేలలు పెండింగ్ జీతాలు,పంచాయితీ కార్మికులకు పిఎఫ్,ఇఎస్ఐ పెండింగ్ బకాయిలు ఆఫీస్ స్టాఫ్ మరియు మేస్త్రీలకు,డ్రైవర్లు కు పెండింగ్ జీతాలు చెల్లించాలని వారి డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణం చెల్లించాలని, కనీస వేతనం 21000 ఇవ్వాలి. గ్రామపంచాయతీ కార్మికులకు హైకోర్టు 2015 వ సంవత్సరంలో ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు అమలు చేస్తున్న ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ 6000 ఇవ్వాలి. 132వ జి.ఓ అమలకు 551 జీవో ఆటంకముగా ఉన్నది. దీనిని రద్దుచేసి132, 57 జీవోలు అమలు టెండర్లు రద్దు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయి జీతాలు చెల్లింపు, పనిముట్లు, రక్షణ పరికరాలు యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ తదితర సమస్యలను చేపట్టడం గురించి గ్రామ పరిశుభ్రత ప్రజారోగ్యం పర్యావరణాన్ని కాపాడేందుకు మా ప్రాణాలను ఫణంగా పెడుతున్నామని ,విష వాయువులు మా ఆరోగ్యాన్ని సైతం దెబ్బతీస్తున్నాయని ప్రజలకు ప్రభుత్వం తరపున సేవలు చేస్తున్నాము. అయినా ప్రతి నెల జీతాలు ఇవ్వడం లేదు. స్వచ్ఛ భారత్ కార్మికులకు కుడా రెండు నుండి 8 నెలలు బాకయిలు ఉన్నాయి. దీనితో మా కుటుంబాలు పస్తులుతో బతకాల్సి వస్తున్నది. గత మూడు సంవత్సరాలుగా జీతాలు కూడా పెంచలేదు. నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా మా జీతాలు పెరగలేదుని పారిశుద్ధ్య కార్మికులు వాపోతున్నారు.అదే విధంగా పెట్రోలు, డీజిల్ గ్యాస్, కరెంటు, ఆర్టీసీ చార్జీలు, విద్యా వైద్య ఖర్చులు, ఇంటి కావున బకాయి జీతాలు,పిఎఫ్, ఇఎస్ఐ వెంటనే చెల్లించడంతో పాటు మా జీతాలను 21 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఏళ్లతరబడి వెట్టిచాకిరి చేస్తున్నా ప్రభుత్వాలు తమ గోడు పట్టించుకోవడం లేదని గ్రామపంచాయతీ కార్మికులకు హైకోర్టు 2015 వ సంవత్సరంలో ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.



హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలు, గుర్తింపు కార్డు, పీఎఫ్, ఈఎస్ఐఐ, ప్రమాద బీమా పథకాలను అమలు చేయాలని 1999 లో జీవో ఎంఎస్ నెంబర్ 551 నీ జారీ చేశారు. 2019 ఫిబ్రవరి 8న ఇచ్చిన జీవో ఎంఎస్ నెంబర్ 132 సహితం అమలు జరగడం లేదని, ఇస్తున్న నామమాత్రపు జీతాలు కూడా ప్రతి నెల ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్ లు పెడుతున్నారని వారు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు. లేని యెడల రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాబోయే రోజులలో నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చెన్నయ్య, పెంచలమ్మ,పెంచలయ్య, గజ, తేజ, పుల్లయ్య,జయరామయ్య, పార్వతి, పోలయ్య, చిన్నా, యానాదమ్మ, కనకయ్య, లక్ష్మి, మారయ్య, శేషాద్రి,అచ్చమ్మ, కృష్ణయ్య, రాజమ్మ, యేరికిలమ్మ, చెనమ్మ, దర్గావతి, నాగేంద్ర, కనకయ్య, చిన్నా, వెంకటశేషమ్మ,చినపెంచలమ్మ,రాజేష్ పెంచలమ్మ, పుల్లయ్య, వెంకటేష్, పెంచలయ్య, కృష్ణవేణి, కిషోర్,సుధాకర్,వెంకటేష్,మహేష్, శివ, గంగయ్య సుబ్రహ్మణ్యం, పెంచలయ్య, గంగయ్య, రమణ, వెంకటయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి బత్యాలను ఆహ్వానించిన క్లబ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మీడియా మిత్రులు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్సీ, టిడిపి సీనియర్ నాయకులు బత్యాల చెంగల్ రాయులును తిరుపతి జిల్లా రేణిగుంటలో బుధవారం జగబోయే ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ప్రెస్ క్లబ్ అసోసియేషన్ వారు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయులును మంగళవారం తిరుపతిలోని ఆయన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికనుఅందజేసిప్రెస్‌క్లబ్‌ప్రారంభోత్సవానికిఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కందుకూరి మురళీ మోహన్, ప్రధాన కార్యదర్శి అంకి సుబ్రమణ్యం, హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ సింగిరి బాలసుబ్రమణ్యం, బాలాజీ మెడికల్స్ నాగేంద్ర ఇంకా మీడియా మిత్రులు మరియు ప్రెస్ క్లబ్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జెండా మోసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

– సంస్థాగత టిడిపి ఎన్నికల పరిశీలకులు దినేష్ రెడ్డి

**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** టీడీపీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని సంస్థాగత టిడిపి ఎన్నికల పరిశీలకులు దినేష్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పెద్దమండ్యం మండలం కలిచెర్లలో మంగళవారం మండల టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎంపిక సమావేశం జరిగింది.మండల అధ్యక్షుడు తొమ్మిది క్లస్టర్లు,నలుగురు పోటీల్లో ఉండగా అధిష్టానం మేరకు వారికి ఎంపిక చేస్తారని తెలిపారు.పార్టీకి కష్టపడిన కార్యకర్తలు అధిష్టానం గుర్తించిందని తెలిపారు. ఇంతవరకు పదవులు ఆశించకుండా పనిచేసిన వారు కూడా పదవిలో లభిస్తాయన్నారు.త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా,పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కలిసి ముందుకు సాగాలన్నారు.కార్యకర్తలందరూ క్రమశిక్షణతో మెలగాలన్నారు.అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు.విభేదాలను పక్కనపెట్టి ఐకమత్యంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దమండెం మండల గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం,ప్రధాన కార్యదర్శి రెడ్డి బాషా,సీనియర్ నాయకులు రెడ్డి పీర,రామ్మోహన సలహాదారుడు శ్రీనివాసులు,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు,యూనిట్ ఇంచార్జ్ బిక్కా మధూకర్ యాదవ్,ఆర్ఎంపీ డాక్టర్ సిబ్యాల రమేష్ బాబు,మండల గ్రామ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి,డైరెక్టర్ కలవ రవి జనసేన

**పీలేరు మేజర్‌న్యూస్** : మదనపల్లి నీ జిల్లాను చేస్తూ పీలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించిన సందర్భంగా పీలేరులో టిడిపి శ్రేణులు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, మార్కెట్ డైరెక్టర్ కలవ రవి జనసేన ఆధ్వర్యంలోపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పురం రామ్మూర్తి మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పనిప్రభుత్వంకూటమిప్రభుత్వమని పాదయాత్రలో భాగంగా లోకేష్ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేసిన కృషివల్లే ఈరోజు పీలే రెవిన్యూ డివిజన్ సాధ్యం అయ్యిందని అన్నారు. అదేవిధంగా జనసేన పార్టీ పీలేరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలపరవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ మదనపల్లిని జిల్లాను చేస్తూ పీలేరు ను రెవెన్యూ డివిజన్ చేయడం కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి కి నిదర్శనంఅనిఅన్నారు.అలాగేపీలేరు ను మున్సిపా




లిటీగా త్వరలో ప్రకటిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రహమతుల్లా, తెలుగుయువతనాయకులుమౌల, తెదేపా నాయకులు శ్రీనాథ్, రెడ్డి భాష, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుబ్రమణ్య స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవం

– ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యం వెల్లడి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి – నిమ్మనపల్లి రోడ్డు వశిష్ఠ పాఠశాల ఎదురుగా ఆర్.ఎస్ నగర్ నందు వెలసివన్న శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం 12:05 గంటలకు మహా కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు వేడుకగా జరుగనున్నాయి. ఐదేళ్ల కిందట నిర్మించిన ఈ ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చెందింది.ఈ ప్రాంత భక్తులు సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకోవాలంటే పళణి,తిరుత్తిని వంటి ఆలయాలకు వెళ్లాల్సి ఉంది.అయితే మదనపల్లి పరిసర ప్రాంతంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయాన్ని నిర్మించాలని రాచపల్లి అనురాధ సుబ్రహ్మణ్యం దంపతులు నిర్ణయించుకున్నారు.ఈ క్రమంలో ఐదేళ్ల కిందట నిమ్మనపల్లి రోడ్డులోని ఆర్ఎస్ నగర్ నందు శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాన్ని నిర్మించారు.అప్పటినుండి ప్రతి ఏటా ఆడికృత్తిక, సుబ్రమణ్య స్వామి షష్టి రోజున అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి,వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఐదు సంవత్సరాలు పురస్కరించుకొనిఆలయంవద్ద ఘనంగా పూజా కార్యక్రమాలు



నిర్వహించేందుకు ధర్మకర్తలు ముందుకు వచ్చారు.మార్గశిర శుద్ధ షష్టి సందర్భంగా బుధవారం ఆలయం వద్ద అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దాతల సహకారంతో పూజా కార్యక్రమాలకు హాజరయ్యే భక్తులకు స్వామి దర్శనం కల్పించి,తీర్థప్రసాదాలు అందజేసి,పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించనున్నారు.

# విద్యార్థులు,యువకుల అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగ్

– భయాందోళనకు గురవుతున్న ప్రజలుద– పోలీసులు నియంత్రణకు కృషి చేయాలని విజ్ఞప్తి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** కొంతమంది యువకులు నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువకులు,విద్యార్థుల ప్రమాదం పొంచి ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.ఒకే దివ్య చక్రవాహంలో నలుగురు అతివేగంగా విన్యాసాలు చేసుకుంటూ అంగళ్లు నుండి హార్సిలీహిల్స్,బి.కొత్తకోట వరకు విన్యాసాలు నిర్వహించినట్లు ప్రజలు తెలిపారు. ద్విచక్ర వాహనంలో విన్యాసాలు చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో సైతం హల్చల్ చేస్తూ ఉంది .కనీసం హెల్మెట్ కూడా ధరించకుండా నలుగురు వ్యక్తులు ఒకే ద్విచక్రవాహంలో విన్యాసాలు చేసుకుంటా రావడం ప్రజలు అవాక్కయ్యారు. పోలీసులు పలుమార్లు అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగుపై అవగాహన కల్పించినప్పటికీ వారు తీరు మార్చుకోకపోవడం దురదృష్టకరమన్నారు.ఇప్పటికైనా పోలీసులు మరింత కఠినంగా యువకులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు మృతి తీరని లోటు

### ఆంధ్రప్రదేశ్ ఖాదిచైర్మన్ కేకే చౌదరి

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండల మాజీ ఎం.పీ.పీ కందుల గుండయ్య నాయుడు ,మరణం పార్టీకి తీరని లోటు అనిఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కస్తూరి కోటేశ్వర చౌదరి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ “కందుల గుండయ్య నాయుడు , మొదటినుంచి తెలుగుదేశం పార్టీలో ఒక లెజెండ్‌గా, మాస్ లీడర్‌గా, ముక్కుసూటి నాయకుడిగా గత నాలుగు దశాబ్దాలుగా మాలాంటి వాళ్లకి ఆదర్శంగా నిలిచిన నాయకుడని తెలియజేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యాన్ని నింపాలని కోరుకుంటున్నాను అన్నారు.బుధవారం,ఉదయం చిట్వేలి మండలం, వారి స్వగ్రామం కె. కందుల వారి పల్లి ,నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఘనంగా నివాళులర్పించాలని పిలుపునిచ్చిన ఆయన సీనియర్ నాయకులు తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు అందరూ కలిసి రావలసిన అవసరం ఉందని ఆయన అందరికీ విజ్ఞప్తి చేశారు. ఆయన లేని లోటును పూడ్చేందుకు తెలుగు తమ్ముళ్లు కదిలి రావాలని అందరికీ విజ్ఞప్తి చేశారు.





# రేపు మదనపల్లెలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పర్యటన

### – వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ వెల్లడి – పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపు

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : రేపు అనగా గురువారం రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మదనపల్లెలో పర్యటిస్తారని మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ పర్యటనలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్షా సమా వేశం నిర్వహిస్తారన్నారు.అదేవిధంగా ప్రజల నుండి వినతుల స్వీకరిస్తార న్నారు.ఈకార్యక్రమానికిసంబంధించి వైయస్సార్సీపి శ్రేణులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు,కార్యకర్తలు,ప్రజ లు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా కిరణ్ రెడ్డి,మండల ఎంపీపీ వెలుగు చంద్రా రెడ్డమ్మ,



మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ టౌన్ కన్వీనర్ జింకవెంకటాచలపతి,రామసముద్రంమండలకన్వీనర్ కేశవ రెడ్డి,నియోజక వర్గం యువజన విభాగం నాయకులు హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.